

★ 'రొమాంటిక్ స్పెషల్' కథలన్నీ చాలా బావున్నాయి. ముఖ్యంగా సం'దేహం' , 'నాలుగో అలారమ్' .. ఈ రెండు కథలూ బాగా ఆలోచింపచేశాయి. మొదటికథలో- యువతీయువకుల చిత్తచాంచల్యాన్ని చక్కగా చిత్రించారు రచయిత. మనసు నియంత్రణకు ఆధ్యాత్మికతను ఉపయోగించడం ఎంతో నచ్చింది. రెండో కథలో- నాగరికత అని మనం దేన్ని అనుకుంటున్నామో అది మనల్ని ముందుకు నడపడం లేదని చమత్కారంగా చెప్పారు రచయిత. పాతవిగా భావించి మనం దూరంచేసుకునే విలువలే.. అవసరమైనపుడు మనల్ని ఆదుకుంటాయని చెప్పడం బాగుంది.

– *'శ్రీగంగ'*, సికింద్రాబాద్

★ సంచిక అదిరింది. ప్రతి కథా ఓ అర్థం, పరమార్థం, అంతరార్థాలతో అలరించింది.

– ***యు.చిట్టిబాబు***, న్యూ పాల్వంచ

★ 'నేనే' కథ సాహితీప్రియుల్ని ఎప్పటికీ ఆకట్టుకునేదే. చక్కని శైలితో పదలాలిత్యంతో సాగింది.

–***జి.శ్రీ***, పెద్ద చెల్మెడ

★ పక్కదోవ పట్టిన పురుష పుంగవుడికి 'పాలపడుచు' మంచి గుణపాఠమే చెప్పింది. ముగింపు నవ్వు తెప్పించింది. అలనాటి కథల్ని అందిస్తున్న 'కథకుల ఫైల్' దాచుకునేదిగా ఉంటోంది.

– ***బిక్కునూరు రాజేశ్వర్, భాగ్యరాజ్***, పొన్కల్

★ రొమాంటిక్ స్పెషల్‌లో అన్ని కథలూ బాగున్నాయి. సం'దేహం' కథ చాలా బాగుంది. రచయితకి ప్రత్యేక అభినందనలు.

–***బి.పి. కరుణాకర్***, హైదరాబాద్

★ ఆగస్టు విపుల రొమాంటిక్ స్పెషల్ సంచికలోని కథలన్నీ ఆసక్తికరంగా చదివించాయి.

– ***మహమ్మద్ రఫీక్***, దిగువపల్లి

★ సం'దేహం' కథ సందేశాత్మకంగా ఉంది. చాలా బాగుంది. ముఖ్యంగా విద్యార్థినీ విద్యార్థులు చదివితీరాల్సిన కథ ఇది.

– ***ఆర్. లక్ష్మి***, పోరంకి.

★ కథలన్నీ అద్భుతంగా ఉన్నాయి. 'పాలపడుచు', 'ఆరూ తొమ్మిది' , 'ఆ రాత్రి' , 'సమాగమం', 'ఔను వాళ్లిద్దరూ పారిపోయారు' , 'నిట్టూర్చకు చంద్రుడా', 'చిత్రసుందరి' కథలు బాగా చదివించాయి. కథకుల ఫైల్‌లో మాడపాటివారి కథ సంచికకే హైలెట్! ఇది భద్రపరుచుకోవాల్సిన సంచిక.

–***రమాదేవి***, *గుంటూరు*

★ తొమ్మిదేసి తెలుగు, అనువాద కథలు వేటికవే పోటీపడ్డాయి. 'కథకుల ఫైల్'గా అందించిన మాడపాటి వారి 'నేనే' నిజంగా ఓ అద్భుతం. ఈసారి ముషాయిరా లేకపోవడం ఒకచిన్న లోటు

– ***లక్ష్మీసాహితి***, విశాఖపట్నం

★ ఆగస్టు 'విపుల' చాలా బాగా వచ్చింది. కథలన్నీ బాగా ఉన్నాయి. 'పాలపడుచు', 'ఆరూ తొమ్మిది' , 'ఆరాత్రి' బాగున్నాయి. అలాగే 'కథకుల ఫైల్' నిర్వాహకులు డా. వేదగిరి రాంబాబుగారికి హ్యాట్సాఫ్. తెలుగు కథలూ అనువాదకథలకు తీసిపోలేదు. ప్రముఖుల 'పరామర్శ'లు బావున్నాయి. పదేపదే చదివించాయి. ఎప్పుడో చదివిన 'నేనే' కథని మళ్ళీ చదివించినందుకు ధన్యవాదాలు

– ***గోపాలరత్నం***, హైదరాబాద్




**చతుర, విపుల చందా కట్టాలనుకుంటున్నారా?**

సంప్రదించండి:

ఈనాడు టోల్ ఫ్రీ నెం: **18004258888** లేదా

vipula.chatura@gmail.com





మీ అభిప్రాయాల్ని e-mail : vipula.chatura@gmail.com కు మెయిల్ చేయవచ్చు.